# ఆమె పేరు రాత్రి

చక్కిలం విజయలక్ష్మి

**పడుపుకత్తె** జీవితంలా ప్రపంచం పూర్తిగా అంధకారమయమైంది. ఆవో ఏడవలేని నవ్వును పులుముకున్న పెదిమల్లా వీధి దీపాలు డిమ్‌గా వెలిగాయి. వెలుగూ 'వెవ్వెవ్వె' అని వెక్కిరిస్తున్నట్లుగా ఆ వీధికి దూరంగా ఉండిపోయింది.

తలుపు కిర్రుమని తెరుచుకుంది.

కొంచెంసేపు నిశ్శబ్దం. దాన్ని ఖూనీ చేస్తూ అగ్గిపుల్ల గీసిన చప్పుడు.

లైటు లేదా?

లేదని తెలుస్తూనే ఉంది.


"రండి."

చూరు క్రింద తల వంచి, మళ్ళీ తల ఎత్తి గుమ్మం ముందు తల వంచి, మళ్ళీ తల ఎత్తబోయి "అబ్బా" అన్నా డతను.

ఎదురుగా నూసేసరికి బుడ్డి దీపం పట్టుకుని ఆమె. . .!

గాట్లో, మొటిమలో అర్థం కాని అస్తవ్యస్తపు గరుకుదనపు అందానికి దీపపు వెలుగు మెరుగు పెడుతుండగా, కరిగి కరిగి మిగిలిపోయిన చివరి హిమ బిందువులా కళ్ళలో ఘనీభవించిన చివరి మెరుపు!

అలక్ష్యం చేయుబడిన అందంలా, చిదిమి వేయ



బడిన చిగురుటాకులా ఉంది ఆమె!

"దెబ్బ తగిలిందా? క్షమించండి. బొంగు జారినట్లుంది" అంది నొచ్చుకున్నట్లుగా.

ముళ్ళ చెట్టు మీద గులాబీని, వంకంలో పద్మాన్ని చూడటం సహజమే అయినా బురద గుంటలో హంసలా దిగ్భ్రమ కలిగించిం దతనికి ఆమె మాట తీరు.

అత నేమీ సమాధానం చెప్పకముందే మళ్ళీ "రండి" అంది.

ఆమె ఆహ్వానాన్ని ఎలా మన్నించాలో అతనికి తెలియలేదు. ఎందుకంటే, ఎక్కడికి రమ్మంటుందో, ఎక్కడికి వెళ్ళాలో అతనికి తెలియదు. అక్కడ కుర్చీగానీ, బల్లగానీ మరోటిగానీ లేదు.

అతని ఇబ్బంది ఆమె గమనించిందా?

కామోసు.

దీపాన్ని ఒక మూలగా పట్టింది.

వీపు వంగిపోయిన వృద్ధురాలిలా ఆ మూల కుక్కి మంచం! దాని మీద మురికితో మాగిపోయిన బొంత!

తను వెతుక్కుంటూ వచ్చిన సుఖం దొరికే స్థలం చూడగానే అతని వెన్ను జలదరించింది.

చటుక్కున వెనుదిరగబోయాడు.

ఆమె గమనించలేదు. కానీ వెళ్ళి మళ్ళీ తలుపును 'క్రిరు' మనిపించింది. అత నేదో అనబోయాడు. కానీ ఇంకా ఆమె చేతిలోనే ఉన్న దీపం ఆమె ముఖాన్ని చూపుతూ ఆ శబ్దం ఆమె గుండెకు ప్రతిధ్వని అని నిశ్శబ్దంగా చెబుతూ. . .

ఆ తలుపు చేసిన శబ్దంలో ఎంత బరువును భరిస్తున్నా వోపలేని నీరసం! ఎంత తప్పనిసరి కదలిక! కాళ్ళ మీద, కదలనని మొరాయించిన కాళ్ళ మీద వాతలు పెట్టినప్పుడు ఆ కాళ్ళు కదులుతూ చేసే ఆర్తనాదం!

బజారుదానికి బాధా!

వ్యభిచారిణికి వ్యథా!

గుమ్మానికి బిగించిన ఆమె గుండే, దీపానికి అమర్చిన ఆమె మనసూ 'నిజం ఒట్టు' అంటున్నాయి!

అతను ఆగాలని అనుకున్నాడు. ఆగిపోయాడు.

తెలుసుకోవాలి అనే ఆసక్తా?

వూహూ౦.

అతని అంతరంగంలోని ఆర్తి.

అతనిలో నిక్షిప్తమైన నిర్వేదం.

అతనిలో ఇంకా చావకుండా మిగిలి ఉన్న మనసు.

దాని గోడల కంటుకుని ఇంకా కొన వూపిరితో బ్రతికి ఉన్న సున్నితత్వం.

"భయం లేదు. కూర్చోండి. ఇక్కడికి పోలీసులు రారు" అంది దీపాన్ని చూరుకు వేలాడుతూన్న తీగకు తగిలిస్తూ.

పోలీసులా! ఎంత హాస్యం! ఇంత అసందర్భంగా! అయినా. . .ఈ హాస్యమే లేకపోతే మనిషి కన్నీళ్ళలో ఈ సృష్టి యావత్తూ కొట్టుకుపోయేదేమో.

పోలీసులు వస్తారని భయపడడానికి ఏవుందని? ఆమె ఏమివ్వగలదని! తన మనసు నవ్విన నవ్వు


మాబడి – విద్యాసాంస్కృతిక మాసపత్రిక

ఏడవతరగతి చదివే విద్యార్థులకోసం నెల నెలా వెలువడుతుంది.

విడిప్రతి: రు. 2-00 లు

సం॥ చందా: రు. 20-00 లు — జూన్ నెల నుండి మార్చి వరకు

చందా పంపాల్సిన చిరునామా:

MAARADI, CHOWDEPALLE-517257

జూలై 30వ తేదీ లోపల చందా పంపిన వారికి 5 రూ॥ లు విలువ చేసే తెలుగు, ఇంగ్లీషు డిక్షనరీ ఉచితం.

ఏజెన్సీ వివరాలకు:

— MARGADARSI MARKETING PVT Ltd.,
EENADU COMPOUND, HYDERABAD-4.

❊ నూతన యవ్వనం పొందండి ❊



జీవితములో పోగొట్టుకున్న యవ్వనము నరముల బలహీనతలను తిరిగి పొందుటకు ఇతర చికిత్సల వలన ప్రయోజనము పొందక విసుగుచెందినవారు సంపూర్ణ సుఖము పొందుచున్నారు

భారత ఆయుర్వేద వైద్యములో నిపుణత పొందిన

కవిరాజ్. డా॥ డి. హనుమంతరావు (L.I.M.S)

మహాంకాళీ వీధి, సికంద్రాబాదు

సలహాఫీజు 10 రూ॥ లు, మందుల చార్జీలు ప్రత్యేకం.

సంప్రదించు వేళలు:

ఉదయం 8 నుండి 12 వరకు పగలు 3 నుండి 7 వరకు.

ఆదివారం: ఉదయం 8 నుండి 12 వరకు.

ప్రతి నెల 4, 5 తేదీల్లో విశాఖపట్టణం హోటల్ డాల్టీ, డాబాగార్డెన్స్‌లో క్యాంపు కలదు.

పాఠశాల విద్యాసాంస్కృతిక మాసపత్రిక

పదవతరగతి చదివే విద్యార్థులకోసం
నెలనెలా వెలువడుతుంది.

విడిప్రతి: రూ.2-50, సం॥చందా రూ.25/—
(జూన్ నెలనుండి మార్చివరకు)

చందా పంపాల్సిన చిరునామా:
PATASALA, CHOWDEPALLE-517257.

జూలై 30వతేదీ లోపల చందా పంపినవారికి రూ.5/-
విలువచేసే తెలుగు ఇంగ్లీషు డిక్షనరీ ఉచితం.

ఏజెన్సీ వివరాలకు:- MARGADARSI MARKETING PVT Ltd,
EENADU COMPOUND, HYDERABAD-4.

శ్రీ సుబ్రహ్మణ్యస్వామి కృప పొందిన
"యోగి యాదవ్"

ఆర్యా !

మీ నిత్య జీవితంలో తీరని సమస్యలను తమయొక్క యోగశక్తితో జయింపచేసి మిమ్ములను ఆశ్చర్యచకితులనుగా చేస్తారు.

అనేక ఉన్నత ఆధికారులు, అభిమానులు "యోగి యాదవ్" విశేష యోగ కృపచే కష్టముల నుండి విముక్తులయినారు.

మీ మనస్సును క్లేశపరచు సమస్యలలో ఒక్క ప్రశ్నను వివరంగా వ్రాసి మీ యింటి విలాసము 90 పైసల తపాలా బిళ్ళలతో ఈ క్రింది విలాసమునకు పంపిన యెడల మీ సమస్యల తీరు విధమును "యోగి యాదవ్" వివరముగా తెలియజేస్తారు. "యోగి యాదవ్" గారికి పెద్దపెద్ద అధికారులు పంపిన 'సర్టిఫికెట్లు' (Certificates) యొక్క కాపీ మీకు పంపబడును.

విలాసము: "యోగి యాదవ్"

57, పళనియప్ప నగర్, మద్రాసు-600 087.

N.B. : మీ ప్రశ్నను ఆంగ్లములో మాత్రమే వివరంగా వ్రాసి పంపవలయును.

బయటికి వినిపించి ఉంటే ఇక్కడేదో ప్రళయం సంభవించిందని నిజంగానే పోలీసులు వచ్చేవారు.

"కూర్చోండి." మళ్ళీ అంది.

ఆమె గొంతులోని మార్దవం మంచం వైపు నడిపింది.

భయపడుతూనే కూర్చున్నాడు.

డబ్బుకోసం ఒళ్ళు పరచిన రోగిష్టి పడుపుకత్తెలా మంచం బాధగా మూల్గింది.

పాము మీద కాలు వేసినవాడిలా ఎగిరిపడ్డాడతను.

కొంచెం శబ్దం అయ్యేలా నవ్విం దామె.

ఎంత ముగ్ధత్వం!

తన గతాన్ని, వర్తమానాన్ని, భవిష్యత్తును అన్నీ మరచి అరక్షణం స్వచ్ఛంగా నవ్విన నవ్వు. ఆ నవ్వుకోసమే పుట్టినట్లూ, ఆ నవ్వు తప్ప ఆమె మనసులో ఇంకేమీ లేనట్లూ, పువ్వులాంటి మనసంతా ఆ నవ్వులో నింపి. . .

ఎంత మధురమైన నవ్వు!

ఏ అతిశయించిన అందానికైనా ఆయుష్షు అత్యల్పం! ప్రకృతిలో ఘోరమైన శాపం అది.

ఆమె నవ్వు కరిగిపోయింది.

"ఆ మంచం అలాగే అంటుంది. అయినా దాని కా బాధ తప్పదు. కూర్చోండి" అంది. వెనకటి నవ్వుకు పొంతనలేని నిర్లిప్తత.

"దాన్నెందుకు బాధించడం?" మొదటిసారిగా ఆమెతో మాట్లాడాడు.

ఆమె కళ్ళు పసిపాపలా, కొత్త లోకాన్ని కొత్తగా, వింతగా చూస్తున్న పసిపాపలా అమాయకంగా, ఆశ్చర్యంగా. . .తర్వాత ఆమె ఆపాలని ప్రయత్నించిన నిట్టూర్పు ఆ నిశ్శబ్దంలో అస్పష్టంగానైనా వినిపించనే వినిపించింది.

"అది నా జీవితంలో ఒక భాగం—వూహూః వాలోని ఒక భాగం. నేను, వూహూ, అది,వూహూ, నేను, వూహూహూ—మే మిద్దరం బాధ పడకపోతే రోజా బాధ పడకపోతే రోజా గడవదు."

ఆమె నవ్వింది, నవ్వినట్లుగా.

ఆ మసక వెలుగుకు, ఆ మాత్రానికే స్పష్టం అవుతున్న ఆ పరిసరాలకు తన కళ్ళు అలవాటు పడ్డాయి. ఆమె నవ్వు ఆ విధంగా తన కళ్ళపడింది.

బ్రహ్మాండాన్ని నోట్లో దాచుకున్న శ్రీకృష్ణుడిలా ఆమె జీవితాన్ని అప్రయత్నంగా ఆమె నవ్వు వెల్లడించింది. మనసుకు మాటలు లేవు. అందుకే దాని భావాలు మాటలు వెల్లడించలేవు. మాటలు లేని చూపులు, నవ్వులే దానికి సరియైన భాష్యం కాబోలు!

"దయచేసి కూర్చోండి. ఈ రోజు గడవ నివ్వండి." మళ్ళీ నవ్వింది.

ఆ నవ్వు "మా మీద మీరు జాలి పడుతున్నట్లున్నారు. మీ జాలి నా కడుపు నింపదు. నా కడుపు కొడుతుంది గాని—దయచేసి జాలిపడకండి—నన్ను, నామంచాన్నీ బాధించండి. హింసించండి. ప్లీజ్" అని జాలిగా ప్రార్థిస్తున్నట్లుగా ఉంది!

అతను అయిష్టంగానే కూర్చున్నాడు.

ఈసారి ఆ మంచం మూల్గు కడుపు నింపుకో బోతున్న అన్నార్తుడిలా ఆనందంగా నవ్వినట్లుగా

ఉంది!

ఆమె సంతృప్తిగా చూసి ఆ గదిలోనే పార్టిషన్ కట్టిన తడిక అవతలికి వెళ్ళిపోయింది.

అతను అప్పుడు చూశాడు.

బొంగులతో కప్పు వేసిన ఆ గది ఆమె జీవితంలాగే ఇప్పుడో, అప్పుడో కూలిపోయేలా ఉంది. ద్వార బంధం ఇవతల ఒక బొంగు జారి ఉంది. నులకతాడు దండానికి వేలాడుతున్న రెండు చీరెలు, రెండు జాకెట్లు, ఒక బ్రా. ఆ బ్రా బాగా మాసిపోయి ఉంది. ఆ దృశ్యం అతనికి జుగుప్స కలిగించింది. చటుక్కున చూపులు మరల్చుకున్నాడు.

ఒక మూలగా ఆరిపోయిన పొయ్యి, పక్కనే మసి బారిన రెండు మూతలేని గిన్నెలు. సత్తు, గ్లాసులు, పెచ్చు లేసిపోయిన పింగాణి పళ్ళెం నల్లగా పొగచూరిన ఒక మోస్తరు చెక్క పెట్టె ఆ పెట్టె మీద వదలిన లోపలి పావడా కాబోలు చిలుము డాగులతో కుప్పగా పడి ఉంది. పెట్టె మీంచి నేలకు జానెడెత్తున క్రిందికి జారి ఉన్న ఆ పావడా ఓపు చివరను అందుకునేందుకు రెండు ఎలుకలు ఎగురుతూ శతధా ప్రయత్నిస్తున్నాయి. మంచినీళ్ళ కుండ మీద మూతకు బదులుగా చేట బోర్లించి ఉంది.

భయం భయంగా మంచంకేసి చూసుకున్నాడు.

ఎందరికో సుఖాన్ని అందించి అలిసిపోయిన మంచం. నడుములు జారిన మంచం. నరాలు వదులయిన మంచం. కుష్ఠు రోగి శరీరాన్ని చుట్టిన మాసిన పేలికల్లా ఆ మంచాన్ని కప్పుతూ అతుకుల బొంత. ఆ బొంతను కుట్టిన లావుపాటి దారాల అడుగున ఎండిన పూల రూపంలో మిగిలిపోయిన రసికత్వం. రకరకాల అత్తరు నూనెలు పులుముకున్న తల దిండు—వీళ్ళ తరబడి తలంటుకోని తలలా జిడ్డోడుతూ, కంపు కొడుతూ. . .

బయట ఆ గదికి ఆనుకునే పందులు బురదలో పొర్లిన మెత్తని చప్పుడు.

అతను తల విదిలించాడు.

ఆమెను. . .ఆమెను అక్కడ చూసిన దృశ్యం గుర్తు వచ్చింది.

•   •   •   •

మనసును మరచిపోయే ప్రయత్నంలో ఇల్లు వదలి బయటకు వచ్చాడు.

ఇంకా సినిమాలు వదల్లేదు. రోడ్ల మీద జనం అట్టే లేరు. వాహనాల హడావుడి లేదు. పరధ్యానంగా నడిచినా ఫరవాలేదు.

ఏదో ఆలోచన. ఆవేదనను పక్కకు నెట్టే ఆలోచన. ఆలోచనైనా సుళ్ళు తిరిగి కేంద్ర బిందువును చేరుతూంది. అదే ఆవేదన. అది మళ్ళీ ఆవేదన. ఆ కేంద్ర బిందువును చిదిమి వేయాలి. ఛిద్రం చేయాలి.

బాధ, వేదన, మనోవ్యథ—ఇవి—వీటిని పొగొట్టే ఓ ఓదయినా ఉంటే ఎంత బావుణ్ను.

జలతరంగిణిలా గాజుల గలగలలు!

ఆలోచన ఎంత దూరం లాక్కువచ్చింది!

అంతర్ముఖమైన చూపు లోకంవైపు మళ్ళింది.

నిర్మానుష్యమైన వీధి!

చీకట్నీ రాకాసికి భయపడి తలుపులు మూసుకున్న ఇండ్లు!

అక్కడ. . .అక్కడ. . .నీలాకాశంలో నెమ్మదిగా ఎగిరిపోతూ రెక్క జారి పడిపోయిన తెల్లని పక్షిలా. . .ఆమె!

చీకటి కరిగి కలిసిపోయిన సరసిలో లీలగా తేలుతున్న తెల్ల కలువలా ఆమె!

రాత్రి, రసికత్వ చిహ్నం తెల్లచీరె, గాజులకు భాష నేర్పిన మనసు మువునం ఆమె—ఆమే!

ఆలోచన ఆవేదన మీంచి ఆమె మీదికి మళ్ళితే మనసుకు కొంత విశ్రాంతి దొరుకుతుందన్న ఆశ.

మొదటిసారే—అయినా మనసులోని గాయం మందు కోరుతూంది. కనీసం మైమరుపు.

ఆమె గాజులలో దాగున్న ఆమె మనసు మళ్ళీ పిలిచింది. చీకట్లో మరీ నిగారించిన ఆమె కళ్ళు నిరాకరించ నివ్వలేదు.

జాలి కలిగిస్తుందో నాకు తెలుసు. అయితే ఈ తప్పని సరి వేషం, వ్యవహారం నా కెంత రోతగా ఉందో మీకు తెలీదు. అయినా ఇదంతా రొటీన్. తప్పనిసరి డ్రామా. మీకూ, నాకూకూడా' అన్నట్లుగా చూస్తూం దామె. చూపులతోనే నవ్వుతూంది.

ఆమె వచ్చి మంచం పక్కనే కింద నేల మీద కూర్చుంది.


మంచం మీద కూర్చోమని కనీస సభ్యత పాటించా లనిపించినా, ఈ ఎడం తను సహించలేక పోతున్నాడని ఆమె అపోహ పడుతుందేమోనని జంకు కలిగింది.

చాలా దగ్గరగా ఆమె ముఖం!

బొట్టు రెపరెపలాడే దీప శిఖలా కొంచెం పక్కకు ఒరిగి ఉంది.

"బొట్టు కదూ? అద్దం పగిలిపోయింది ... ఇప్పుడే."

ఆమె మాట తీరులాగే ఆమె కూర్చోవడంలోనూ




ఆలోచన కూకటి వేళ్ళతో ఆమె వెంట పడింది. ఆమె కదిలింది— శిల్పంలా, కావ్యనాయికలా. వెనకే తను.

•   •   •

తడిక అవతల ఏదో భళ్ళున పడి ముక్కలైన శబ్దం!

అమె విట్టూర్పు గట్టిగానే వినిపించింది—పడి ముక్కలైనది ఆమె మనసా అన్నంత గట్టిగా.

క్షణం తరవాత ఆమె ఇవతలకు వచ్చింది.

మాసిపోయిన బొమ్మకు చౌక రంగులు వేసి నట్టుగా మారిన అలంకారం! అందమైన ప్రమిదలో కిరోసిన్ దీపాన్ని వెలిగించినట్టుగా అతకని అలంకారం.

దట్టంగా ఉంది ఘాటు వాసన వేస్తున్న పౌడరు, నల్లగా, బొద్దుగా దిద్దుకున్న కనుబొమలు. పెదాలకు ముదురు రంగు. నుదుటి మీదా, చెంపల పక్కనా కావాలని తిప్పుకుని వదలిన జుట్టుపాయలు.

ముఖం కడుక్కున్న సూచన లేదు. ఆ శబ్దమే వినిపించ లేదు. అలిసిన ముఖం మీదే ఆదరా బాదరా పులుముకున్న రంగులు, వదులుకున్న రింగులు.

జాలిగా చూడబోయి భంగ పడ్డాడతను.

'నే నెలా ఉన్నానో, ఇలా ఉండటం మీ కెంత

ఏదో ప్రత్యేకత, విలక్షణత.

ఈ అందర పేరు? ఈ హుందాతనం పేరు?

సీతా? అయి ఉండదు. సాత్వికతే సీత.

రంభా? అదీ అయి ఉండదు. రసికతే రంభ.

పవిత్రత, విచ్చలవిడితనం రెండూ కలబోసుకున్న స్త్రీ మూర్తి ఎవరు? ఆమె పేరు? ఈమె పేరేమిటో అదే అయి ఉంటుంది.

"మీ పేరు తెలుసుకోవచ్చా?"

"రాత్రి..."

"ఊహూ. మీ అసలు పేరు?"

"శృంగారం." అందంగా నవ్వింది.

"నా పేరు..." చెప్పబోయాడు అలాగైనా తన పేరు చెబుతుందేమోనని.

"అవసరం లేదు. మూడు నిమిషాల వ్యవహారానికి వంశచరిత్ర దాకా వెళ్ళవలసిన అవసరం లేదు. ఓపికా లేదు."

ఆమె నిర్మొహమాటానికి ఆశ్చర్యం వేసింది. ఆమె పేరు చెప్పదనీ అర్థమై పోయింది. ఆమె అర్థం కాలేదు. లోపలికి వచ్చి తలుపు వేసినప్పటి నిస్తేజం, నిర్వేదం, మేకప్ తరవాతి ముఖ కవళికలు, మాటలు!

"ఇంత ఓపికా, తీరికా లేకుండా ఎదుటి వాళ్ళన

ఎలా సుఖపెడతానని మీ ఉద్దేశం?"

"వోపిక లేనిది మనసుకు. వచ్చే వాళ్ళకు దానితో అవసరం లేదు. వాళ్ళు జుర్రుకునే సుఖం శరీరం తాలూకుది. నిజానికి నా శరీరానికైనా అంత వోపిక లేదు. కానీ వచ్చే వాళ్ళకు జుర్రుకునే వోపిక ఉంటుంది. అది చాలు."


"అయితే మీ రెండుకీ వృత్తి చేస్తున్నట్లు?"

ఆమె పగలబడి నవ్వింది. విరగబడి నవ్వింది అలలమీద పొంగి పొరలుతున్న నురగలా చాలా సేపు.

"మీరీ ప్రశ్న అడగడం కంటే నేను దీనికి జవాబు చెప్పడం అమాయకత్వం అవుతుంది. అవివేకం అవుతుంది" అంది అలాగే నవ్వుతూ

అతనికి రోషంగా అనిపించింది.

"డబ్బేగా! ఎంత డబ్బు కావాలన్నా నే నిస్తాను. మీరు..."




ఆమె మంచం కోడు మీద తల ఆనించి అలవోకగా అతని కేసి చూస్తూ అంది—"పగిలిపోయిన అద్దాన్నీ, కరిగిపోయిన మేఘాన్నీ డబ్బుతో వెనకటిలా కూర్చగలమంటే నా జీవితమూ డబ్బుతోనే బాగు పడుతుంది."

ఆ భంగిమలో, ఆ చూపులో, ఆ అనటంలోని మృదుత్వంలో ఆమె తన కెంతో చేరువయినట్టుగా, హృదయాన్ని తాకేంత సమీపం అయినట్టుగా ఫీలయ్యాడతను. ఇదీ అని వివరించలేని మమకారం పొంగి పొరలింది.

అది శిథిల గృహమనీ, ఆమె వ్యభిచారిణి అనీ, దుర్గంధభూయిష్ఠమైన పరిసరాలనీ అతనికి అనిపించ లేదు ఆ క్షణం. సుగంధ పరిమళ పరీవృతమైన విశాల రమ్య హర్మ్యంలో మందమారుతాల రెక్కల మీద ఎక్కి వచ్చిన వెన్నెల పల్చగా పరచుకోగా హృదయేశ్వరి వీణాగాన లహరులలో తేలియాడుతున్న అనుభూతి కలిగింది. ఆనందం మిగిలింది.

ఈ బురదగుంటలోంచి ఆమెను లాగివేస్తే?

ఈ ముళ్ళ కంపమీంచి ఆమెను తొలగిస్తే?

"బాగుపడటం అంటే వర్తమానం గడచిపోయిన గతంలోకి జరిగి కరిగిపోవటమా? అని కాదు. ఎలాగైనా ఈ జీవితంలోంచి దాటుకోవాలని లేదా? ఈ జీవితంలో మీరు పొందే ఆనందం ఏమిటి?"

"ఈ జీవితంలో ఆనందమా! ఏం? తెలుగు నిఘంటువులో అర్థాలు మార్చి రాశారా? రాత్రిని పగలూ అంటే, చీకటిని వెలుగూ అంటే, ముల్లును నువ్వూ అంటే, బండను గుండె అంటే ఈ జీవితంలో ఉన్నది ఆనందమే అవుతుంది."

"మరి ...!"

"మరి ఈ జీవితాన్నే ఎందుకు జీవిస్తున్నానా? ఈ జీవితాన్ని కాదు. జీవితాన్ని జీవిస్తున్నాను. జీవించ టానికి ఈ జీవితాన్ని ఎన్నుకున్నాను. కొంచెం సులభం కాబట్టి. ఏదో పోగొట్టుకుంటామనే భయం ఉండదు కాబట్టి ఆ భయపడేదేదో ముందుగానే పోగొట్టు కుని మొదలుపెడ్తాం కాబట్టి."

అతడు నిర్విణ్ణుడయ్యాడు.

ఆమె వ్యక్తిత్వం అతని అంచనాకు మించి ఉంది.

ఆమె హఠాత్తుగా గుర్తు వచ్చినట్టుగా వెట కారంగా నవ్వుతూ అంది: "అవునూ, వో వ్యభిచారిణి మీద, వో బజారుదాని మీద ఇంత సానుభూతి చూపిస్తున్నారు. మరి మీరు ఇక్కడికి ఎందుకు వచ్చినట్టు? మేకపిల్ల మీద జాలి, మాంసం తింటూ చూపించటానికా?"

అతని ముఖం నల్లబడింది. చిన్నబోయింది.

"నా దో విషాద గాథ ..."

అతడు సిన్సియర్‌గానె అన్నాడు—నిజం చెప్పాలని ఉద్దేశంతోనూ ఉన్నాడు. కానీ ఆమె వినలేదు. చెప్ప నివ్వలేదు.

"ఆగండి. చెప్పకండి. మీ పురాణం విప్పకండి వా కసహ్యం. ఏదో బాధ అంటారు. విషాదగాథ అంటారు. దాని నుంచి రిలీఫ్ కోసమే వచ్చామంటారు. ఇదే మొదలంటారు. అంతా ట్రాష్. ట్రాష్! నెత్తని కత్తిలా మాటల్తో కోసింది.

అతనికి కోపం వచ్చింది. లేచి నిలబడ్డాడు.

"అయితే నేను వెళ్ళిపోతున్నాను. ఎవర్నీ మోసం చేసే అవసరం నాకు లేదు."

ఆమె చటుక్కున అతని చేయి పట్టుకుంది!

అతను వణికిపోయాడు.

ఆమె చేయి వెచ్చగా, వాంఛను రేకెత్తించేదిగా లేదు! చల్లగా, మంచు ముద్దలా జివ్వు మనిపించేలా ఉంది! నెత్తురు జవం చచ్చి, ఉడుకు తగ్గి, చల్లనై, పిరై ...

అతని కళ్ళలో ఆమె ఏం చూసిందో, నెమ్మదిగా చేయి వదలివేసింది.

అతనికి తెలియకుండానే ఆమె బలహీనత—కాదు కాదు— ఆమె అవసరం మీద దెబ్బ కొట్టాడతను.

దీనంగా చూస్తూ "కూర్చోండి. మీరేం అడిగినా చెబుతాను. మీరేం చెప్పినా వింటాను. మీరేం చేసినా ... కానీ, కానీ ... వెళ్ళిపోకండి" అంది మెల్లిగా, జాలిగా.

అతనికి అసహ్యం వేసింది. కచ్చగా ఏకవచన ప్రయోగంచేస్తూ "ఈ కొంచెంసేపట్లోనే నీ వంటే ఎంతో గౌరవం కలిగింది. అభిమానం పెరిగింది. కానీ ... కానీ అదంతా నీ నటన. నీ అసలు వ్యక్తిత్వం ఇదే. నీకు కావలసింది డబ్బు. మగవాడి పొందు. కానీ ఆ నిజాన్ని నిజంగా ఒప్పుకునే ధైర్యం లేదు—లేని పోని సంస్కారపు ముసుగు. తిరస్కారపు రంగు. ఛీ"

ఆమె కళ్ళు బలవంతంగా ఆపుకున్న కన్నీళ్ళతో మిలమిలలాడాయి. రంగు చెదరిన పెదవులు అదురు తుండగా అంది:

"నేను మాట్లాడిన మాటలో అబద్ధమేమీ లేదు. నటన అంతకంటే లేదు. డబ్బు వద్దని అనలేదు. డబ్బు నా జీవితాన్ని బాగుపరచలేదని అన్నాను. మగవాడి పొందును కాదనలేదు. మనసు కోరటం లేదన్నాను. ఈ జీవితంలో ఆనందం లేదన్నాను గానీ..." ఆమె డగ్గుత్తికతో ఆగిపోయింది.

ఆమె ఆవేదన అతని ఆవేశాన్ని కొంత తగ్గించింది. అర్థం చేసుకునే ప్రయత్నంలో ప్రసన్నంగా చూశాడు.

ఆమె మళ్ళీ అంది: "మిమ్మల్ని తిరస్కారంగా మాట్లాడిన మాట నిజమే. మళ్ళీ మిమ్మల్ని వెళ్ళ నివ్వకుండా ఆపిందీ నిజమే. ఎందుకు? నా కడుపు కోసం కాదు. నా జీవితంకోసం కాదు. నా ఆనందం కోసం కాదు. ఇలా రండి."

ఆమె చటుక్కున లేచి తడిక పార్టీషన్ అవతలికి వెళ్ళింది. అతనూ అనుసరించాడు.

అక్కడ...

మేదరి వుయ్యాల!

నల్ల చందనపు చెక్క బొమ్మలా ఎండిపోయిన చిన్న పాపాయి!

ఆమె కళ్ళు వర్షిస్తున్నాయి.

ఆమె కన్నీళ్ళకు ఆమె ముఖానికి అద్దుకున్న అన్ని రంగులూ కరిగి పోతున్నాయి

"చూశారా ఈ పాపను? ఈ పాప నా బిడ్డ.

కానీ తండ్రెవరో తెలీదు. తండ్రి తెలీని బిడ్డను కూడా ప్రేమించటమే మాతృత్వంలోని వరం! లేక శాపమేమో!

ఎలాగో ఈ వూబిలో వచ్చి పడ్డాను. రోతతో ప్రాణాలనయినా వదులుకోవాలనుకునే సమయానికి పాప కాలి తాపులతో 'నీ కడుపులో నే నున్నా'నంటూ గుర్తు చేసింది. ఏది ఏమైనా ఈ బిడ్డ నా ప్రాణం, నా జీవితం, నా గడిచే ప్రతి క్షణం. నా గమనం, గమ్యం. నా జీవన విషాద విపంచి మీద పలికే ఒకే ఒక్క ఆనందభైరవి నా బిడ్డ. మరి రాటు తేలిన నల్లరాతి బండలాంటి నా గుండెనే ఉలి దెబ్బలతో శెలికి గాయం చేయాలని చూసే ఈ సమాజం ఏమీ ఎరగని పువ్వు లాంటి నా బిడ్డను నా అసరా తాను." ఆమె ఉన్మాదినిలా నవ్వింది.

అతడు దిగ్భ్రాంతు డయ్యాడు.

చైతన్య రహితు డయ్యాడు.

గుండె మంచు ముద్దలా అయిపోయింది.

ఆమె గాలి వానకు వడిపోయిన పూలకొమ్మలా వడి ఉంది. అందానికి హృదయం ఇచ్చి, ఆ హృదయానికి ఆనందం ఇవ్వకపోతే ఎంత హృదయ విదారకంగా ఉంటుందో ప్రత్యక్షంగా చూస్తున్నా డతను.

బాధ ఘనీభవించి ఆ గదంతా ఆక్రమిస్తున్న భావన! భరించ లేకపోయాడు.

గొంతు పెగుల్చుకుని, మాటలు కూడలాక్కుని అన్నాడు "మీ కేమీ అభ్యంతరం లేకపోతే మిమ్మ




"అయినా గొప్ప ఆశలేమీ లేవు. ఒక పూట తిన్నా సరే దాని ప్రాణాలు నిలబడాలి. కన్యగానే ఒక మగవాడికి వాడు రిక్షా తొక్కే వాడైనా, భిక్షుకుడైనా సరే ఒకే మగవాడికి ఇల్లాలై, అంతే...బాబుగారూ అంతే."

అత నేమీ సమాధానం చెప్పలేదు, కొంత సేపు చాలా సేపు. చిన్న రొట్టెముక్క కోసం నాలుక చాపి పడిగాపులు పడిన కుక్కలా ఆమె చాలా సేపు అలా అతని కేసి ఆశగా చూసింది.

నిరీక్షణ నైరాశ్యం కాగా అమె కుంగిపోయిన దానిలా అవతలకు వెళ్ళి మంచం మీద వాలి పోయింది.

కాసేపటికి అతను వెళ్ళిపోయిన సూచనగా తలుపు కిర్రుమంది.



లేకపోతే బతక నిస్తుందా?"

ఆమె కుప్పలా కూలిపోయింది.

ఆమె జుట్టు వూడిపోయింది.

బొట్టు చెదిరిపోయింది.

రంగులు పూర్తిగా కరిగి పోయాయి.

ఆమె రోదిస్తూంది, హృదయ విదారకంగా.

"నేను విషం తింటున్నా నంటే దానికి పాలు పట్టటానికే. నేను క్షణ క్షణం చస్తున్నానంటే దాన్ని బతికించటానికే. చూశారా, ఎలా కదలకుండా పడుకుందో! నిద్ర పోతూందనుకుంటున్నారా? లేక చనిపోయిందనుకుంటున్నారా? లేదు, లేదు. నే నాడే నాటకంలో దాని పాత్ర ఉండకూడదు. దాని ఏడుపు, ఆకలి ఏడుపు నా నటనకు భంగం కాకూడదు. దాని ప్రసక్తి ఇక్కడికి వచ్చే అతిథులకు అంతరాయం కాకూడదు. అందుకే. అందుకే, బాబుగారూ, దానికి చీకటి పడగానే నిద్ర మాత్రలు వేసి నిద్ర పుచ్చు తున్నరినీ నేను...నా మీద నమ్మకం ఉంటేనే..."

ఆమె ఆశో, నిరాశో అర్థంకాని చూపు చూసింది.

"మీ మీద నమ్మకం ఉంది. కానీ నా మీదే నాకు నమ్మకం లేదు. నా అదృష్టంమీద నమ్మకం లేదు. నా నీడ పడి ఎవరి జీవితంలోని వెలుగూ మాసిపోవడం నా కిష్టం లేదు. పురుగులు పడిన ఈ పండును ఇలాగే కుళ్ళి పోనివ్వండి. దీన్ని దేవుడుకూడా రక్షించ లేడు. కానీ ఆ కసుగాయను పురుగు ముట్టకుండా చేయాలన్నదే నా తాపత్రయం తపన. ఏ దేవుడైనా దిగి వచ్చి..."

"బిడ్డను వదిలి మీ రుండగలరా?"

"మాతృప్రేమ పురుషుల అంచనాలకు అందనిది. నా ఎదురుగా పురుగులుపడి లుకలుక లాడేకంటే దూరంగా, నా గాలి సోకని సుదూర తీరంలో ఎక్కడో ఉండి ఒక పారిజాతంలా నా వూహలో ఉన్నా చాలు. అంతే చాలు."

ఇప్పుడు ఆమె పెద్దగా నిరాశ పడలేదు. ఎందు–కంటే తన ఆశ ఆశ కాదనీ, దురాశ అనీ ఆమెకు తెలుసు కనక. అది జరిగేది కాదనీ తెలుసు కనక. అయినా హృదయపు మరీ లోపలి పొరల మధ్య ఎక్కడో నిద్ర పోతూన్న మన్నితత్వాన్ని ఆ మగవాడెవరో వచ్చి హఠాత్తుగా కొన వేళ్ళతో నిమిరి నిద్ర లేపి...

ముదిరిన గాలి రాపిళ్ళకు ఆకాశాంగణంలో పెట్టిన ముక్కలు చెరిగి పోతున్నాయి. తూరుపు వైపున మెల్ల మెల్లగా రాజుకుంటూన్న వెలుగు సెగల్ఫ వేడికి వెన్నెల ఫలచబడి కరిగి పోతూంది.

ఆమె తన్నుతాను సంబాళించుకుని లేచి నిలబడింది. జుట్టు గోళ్ళతో వెనక్కు దువ్వుకుని జారుముడి వేసుకుంది. కొంగుతో కన్నీరు ఒత్తుకుని తడబడే అడుగులతో వూయల దగ్గరకు వచ్చింది.

వూయలలో పాప లేదు. *